ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

జాతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 07.09.2024 సమయం 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. హైడ్రాకు చట్టపరమైన హోదా కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో బిల్లును ప్రవేశపెట్టనుంది.

2. తెలంగాణలో స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిగే లోపు బీసీ కుల గణన చేపట్టాలని ప్రభుత్వం యోచిస్తోందని బిసి కమిషన్ ఛైర్మన్ నిరంజన్ తెలియజేశారు.

3. హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా సీవీ ఆనంద్ మళ్లీ నియమితులయ్యారు.

4. ఈరోజు రాష్ట్ర ప్రజలు వినాయక చతుర్థి పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారు. ఈసారి జంట నగరాల్లో ఏర్పాటు చేసిన అన్ని గణేష్ మండపాలకు ప్రభుత్వం విద్యుత్ ను ఉచితంగా అందిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.

**HYDRA BILL**

విపత్తు నిర్వహణ, ప్రజల ఆస్తుల పరిరక్షణ కోసం ఏర్పాటు చేసిన హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అస్సెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ- HYDRA ను మూడు జోన్లుగా విభజించి.. వాటి బాధ్యతలను ఎస్పీ స్థాయి అధికారులకు అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. హైదరాబాద్

పోలీస్ కమీషనరేట్ ను సెంట్రల్ జోన్ గా, సైబరాబాద్ ను నార్త్ జోన్ గా, రాచకొండను సౌత్ జోన్ గా విభజించనున్నారు.
ప్రస్తుతం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనున్న హైడ్రాను హెచ్ఎండీఏ వరకు పొడగించనున్నారు. రెండు నెలల క్రితం ప్రత్యేక జీవో ద్వారా ఏర్పాటైన హైడ్రాకు చట్టపరమైన హోదా కల్పించేందుకు రానున్న అసెంబ్లీ సమావేశాల్లో బిల్లును ప్రవేశపెట్టి, ఈలోగా ఆర్డినెన్స్ ను జారీ చేసేందుకు ప్రభుత్వం యోచిస్తోంది. DESK

**BC COMMISSION**

తెలంగాణలో స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిగే లోపు బీసీ కుల గణన చేపట్టాలని ప్రభుత్వం యోచిస్తోందని బిసి కమిషన్ కొత్త చైర్మన్గా బాధ్యతలు చేపట్టిన నిరంజన్ తెలియజేశారు. ఈరోజు హైదరాబాద్లో విలేకరులతో మాట్లాడుతూ ఆయన బిసి వర్గాల వారికి తెలంగాణలో న్యాయం జరగదన్న ఆందోళన అవసరం లేదని చెప్పారు. జనాభాలో అధిక శాతం ఉన్న కులాల వారికి వారి వాటా అందాలని దీనికోస బిసి కమిషన్ కృషి చేస్తుందని ఆయన చెప్పారు. అంతకుముందు ఉన్న బీసీ కమిషన్ కుల గణన విషయంలో ఎంత పనిచేసిందో వివరాలను ముందు సేకరించి పరిశీలిస్తామని, తరువాత ఎంత త్వరగా పని పూర్తి చేయవచ్చు అనేది నిర్ణయిస్తామని ఆయన చెప్పారు. బిసి వర్గాలకు చెందిన సంఘాలన్నీ సహకరిస్తే స్థానిక సంస్థల ఎన్నికల లోపు కులగణన పూర్తి చేయవచ్చునని ఆయన చెప్పారు. DESK

**IPS**

హైదరాబాద్ పోలీస్ కమిషనర్గా కొత్త కోట శ్రీనివాసరెడ్డి స్థానంలో సీవీ ఆనంద్ మళ్లీ నియమితులయ్యారు. 1991 బ్యాచ్‌కు చెందిన ప్రముఖ ఐపీఎస్ అధికారి సీవీ ఆనంద్.. లా ఎన్‌ఫోర్స్ మెంట్‌లో విస్తృత సేవలు అందించారు. ఆయన పనిచేసిన చోట్ల గణనీయమైన సంస్కరణలను అమలు చేయడంతో పాటు పోలీసు కార్యకలాపాలను ఆధునీకరించడంలో తనదైన ముద్ర వేశారు. 2013-2016 వరకు సైబరాబాద్ పోలీస్ కమిషనర్గా విధులు

నిర్వహించిన ఆయన.. సీసీటీవీ వ్యవస్థలను ప్రవేశపెట్టడం, కేంద్రీకృత ట్రాఫిక్ నిర్వహణ లాంటి సాంకేతిక పరిజ్ఞానం ద్వారా పోలీస్ వ్యవస్థను మెరుగు పర్చారు. తన పదవీ కాలంలో శాంతి భద్రతలను, మత సామరస్యాలను విజయవంతగా నిర్వహించడం, ఆపరేషన్ రోప్ (ROPE) వంటి ట్రాఫిక్ నిర్వహణ కార్యక్రమాలను అమలు చేయడంపై ఆయన దృష్టి సారించారు. మాదక ద్రవ్యాలు, సైబర్ నేరాలకు వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటం.. నార్కోటిక్ కంట్రోల్ బ్యూరోను స్థాపించడానికి దోహదపడింది. ఇదిలా ఉండగా కొత్త కోట శ్రీనివాస్ రెడ్డి విజిలిన్స్ ఎన్ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ తో పాటు ప్రభుత్వ ఎక్స్ అఫీషియో ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. సీవీ ఆనంద్ స్థానంలో ఇంతకముందు శాంతిభద్రతల డీజీపీగా విధులు నిర్వహించిన విజయ్ కుమార్‌ను అవినీతి నిరోధకశాఖ డైరెక్టర్ జనరల్‌గా నియమించారు. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ప్రస్తుతం శాంతిభద్రతల అదనపు పోలీస్ జనరల్‌గా పనిచేస్తున్న మహేశ్ ఎం భగవత్‌కు పోలీస్ పర్సనల్ అదనపు డీజీగా పూర్తి బాధ్యతలు అప్పగించారు. DESK-20

**KTR**

సిరిసిల్లలో ఆత్మహత్య చేసుకున్న 18 మంది చేనేత కార్మికుల కుటుంబాలకు వెంటనే నష్ట పరిహారాన్ని చెల్లించాలని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు డిమాండ్ చేశారు. చేనేత కార్మికులకు నష్టపరిహారం చెల్లించేందుకు ఏర్పాటు చేసిన కమిటీ.. ఇప్పటివరకు ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని, మృతుల కుటుంబాలు ఆందోళన చెందుతున్నాయని రామారావు పేర్కొన్నారు. బతుకమ్మ ఇతర పండుగల నేపథ్యంలో చీరల పంపిణీపై కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వకపోవడంతో.. చేనేత కుటుంబాలు నిరాశలో ఉన్నాయని విమర్శించారు. X

**HARISH**

బయోడైవర్సిటీ బోర్డ్ సిబ్బందికి వేతనాలు చెల్లించనందుకు భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే టి హరీష్ రావు ఈరోజు తెలంగాణ ప్రభుత్వాన్ని విమర్శించారు. బిఆర్ఎస్ హయాంలో పదివేల కోట్ల రూపాయలు కేటాయించినప్పటికీ ఇప్పటికీ సిబ్బందికి ఉద్యోగులకు జీతాలు చెల్లించలేదని ఆయన ఆరోపించారు. శాస్త్రవేత్తలు బయోడైవర్సిటీ బోర్డ్ క్షేత్రస్థాయి సిబ్బందితో సహా ఉద్యోగులందరికీ కూడా వేతనాలు చెల్లించేందుకు తక్షణ నిధులు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. DESK

**GANESH**

గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఈరోజు వినాయక చతుర్థి పండుగతో తెలంగాణలో. ఘనంగా ప్రారంభమయ్యాయి. ప్రజలు భక్తి శ్రద్ధలతో ఉత్సాహంగా వినాయక చవితి పండుగను జరుపుకున్నారు. పర్యావరణానికి అనుకూలమైన పద్ధతిలో గణేష్ ఉత్సవం జరుపుకోవాలన్న ప్రయత్నంలో భాగంగా ప్రతి ఏడాది రాష్ట్రంలో మట్టి విగ్రహాలకు ప్రజాదరణ పెరుగుతోంది. హైదరాబాదులోని ఖైరతాబాద్ లో 70 అడుగుల గణేష్ విగ్రహం వద్ద ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి ఈరోజు ప్రథమ పూజ చేశారు. ఖైరతాబాద్ లో ప్రతి ఏడాది ఏర్పాటుచేసే ఈ అత్యంత ఎత్తైన విగ్రహం లక్షలాది మంది భక్తులను నవరాత్రుల సందర్భంగా ఆకర్షిస్తుంది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఈసారి ప్రభుత్వం హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన అన్ని గణేష్ మండపాలకు ఉచితంగా విద్యుత్ శక్తి సరఫరా చేస్తోందని చెప్పారు జంట నగరాల్లో 1,40,000 కు పైగా గణేష్ మండపాలను ఏర్పాటు చేశారు. గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ కూడా ఖైరతాబాద్ మహాగణపతిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. హైదరాబాదులో కాంగ్రెస్ పార్టీ కార్యాలయమైన గాంధీభవన్ లో వినాయక చవితి పూజ జరిగింది.. పార్టీ నాయకులు జగ్గారెడ్డి, చిన్నారెడ్డి, నిరంజన్ మొదలైనవారు పాల్గొన్నారు. భారతీయ జనతా పార్టీ నాయకులు నాంపల్లిలోని బిజెపి కార్యాలయంలో గణేష్ పూజ నిర్వహించారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి , బండి సంజయ్ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. వినాయక చవితి పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం విస్తృతంగా భద్రత ఏర్పాట్లు చేసింది. DESK/PTC-HYD

**RAJA SINGH**

ప్రస్తుతం గణేష్ ఉత్సవాల సమయంలో హలాల్ సర్టిఫైడ్ మాంసం ఉత్పత్తులను నిషేధించాలని భారతీయ జనతా పార్టీ గోషా మహల్ ఎంఎల్ఏ రాజాసింగ్ హిందువులకు పిలుపునిచ్చారు. చిరకాలంగా హలాల్ ఉత్పత్తులకు వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్న రాజాసింగ్ మరోసారి ..హలాల్ సర్టిఫికేషన్ ఉన్న ఆహార ఉత్పత్తులను కొనుగోలు చేయరాదని హిందువులకు విజ్ఞప్తి చేశారు హలాల్ ఉత్పత్తి సర్టిఫికెట్లు ఇచ్చే సంస్థ తయారీ కంపెనీల నుంచి వసూలు చేసే డబ్బు ఉగ్రవాదానికి వినియోగిస్తుందని ఆయన ఆరోపించారు. హిందూ పండగల సమయంలో ఉగ్రవాద బృందాలు హలాల్ ఉత్పత్తుల ద్వారా డబ్బు సంపాదించేందుకు కుట్ర పన్నుతాయని కూడా ఆయన ఆరోపించారు. DESK

**TGSPDCL**

గణేష్ ఉత్సవాల సందర్భంగా పండుగ మండపాలకు సురక్షితమైన, నిరంతరాయమైన విద్యుత్ సరఫరా ఉండేలాగా చూడాలని తెలంగాణ దక్షిణ విద్యుత్ పంపిణీ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ అలీ ఫరూక్ అధికారులను సిబ్బందిని ఆదేశించారు. గణేష్ మండప నిర్వాహకులు భద్రతను కచ్చితంగా పాటించాలని, విద్యుత్ కనెక్షన్లను కేవలం విద్యుత్ శాఖ సిబ్బంది ద్వారా మాత్రమే తీసుకోవాలని , వారు కరెంటు స్తంభాలపై ఎక్కి నేరుగా తీసుకునే ప్రయత్నం చేయరాదని ఆయన హెచ్చరించారు. DESK

**FLOODS VIJAYAWADA**

విజయవాడలో బుడమేరు కాలువకు మూడు చోట్ల పడ్డ గండిని పూడ్చివేశారు. మంత్రులు అధికారులు ఈ పనిని అత్యంత విజయవంతంగా , సమర్థవంతంగా పూర్తి చేశారని

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రశంసించారు. బుడమేరు గండి పూడ్చి వేయడంతో భవిష్యత్తులో విజయవాడలోకి వరద నీరు వచ్చే అవకాశం లేదని ఆయన అన్నారు.   ఇదిలా ఉండగా ప్రకాశం బ్యారేజ్ గేట్ల మరమ్మత్తు పనులను కూడా విజయవంతంగా పూర్తి చేశారు. DESK

**HYDRA**

భారీవర్ష సూచన ఉన్న కారణంగా మూసి నది లోతట్టు ప్రాంతాల్లో నివసించేవారు సురక్షిత ప్రాంతాలకు తరలిపోవాలని హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ ఎసెట్స్ మోనిటరింగ్ ఏజెన్సీ హైడ్రా సిబ్బంది కోరారు హిమాయత్ సాగర్ ఉస్మాన్ సాగర్ చెరువులలో కూడా నీటి మట్టాలు పూర్తిస్థాయికి చేరుకున్నాయని , ఏ క్షణమైన నీరు దిగువ విడుదల చేయవచ్చునని వారు చెప్పారు. హైడ్రా, రెవెన్యూ అధికారులు ఈరోజు శంకర్ నగర్, చాదర్ ఘాట్ మూసారం బాగ్ వద్ద మూసిలో నీటి మట్టాన్ని పరిశీలించారు. DESK

**WEATHER**

బంగాళాఖాతం మధ్య, ఉత్తర ప్రాంతాల్లో నెలకొన్న అల్పపీడనం మరింత తీవ్ర  అల్పపీడనంగా మారింది. దాని ప్రభావంతో తెలంగాణలో రానున్న నాలుగు రోజుల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది.  DESK

**NDA:** The BJP-led NDA has a slender majority in Rajya Sabha with the support of six nominated members, which would help the party get the nod for key legislations such as the Waqf (Amendment) Bill. After the recent by-elections, the Upper House has an effective strength of 234, with the BJP having 96 members of its own. The number of NDA MPs is 113. Six nominated members, who usually cast their vote with the government, take the strength of the NDA to 119, two more than the current halfway mark of 117.The Congress has 27 members in the Upper House and its allies add another 58, taking the opposition alliance numbers to 85.(DESK)---8

**IPS:** CV Anand has been re-appointed as the Hyderabad commissioner of police, replacing Kothakota Sreenivasa Reddy. A prominent Indian Police Service (IPS) officer from the 1991 batch, C V Anand is known for his extensive career in law enforcement. He has a reputation for implementing significant reforms and modernizing police operations in the regions he has served. Anand served as the commissioner of Cyberabad police from 2013 to 2016, where he was instrumental in enhancing urban policing through technology, including the introduction of CCTV systems and centralized traffic management. During his tenure, he focused on maintaining law and order, successfully managing communal harmony, and implementing traffic management initiatives like Operation ROPE (Removal of Obstructive Parking and Encroachments). He also intensified the fight against narcotics and cybercrime, leading to the establishment of a dedicated Narcotics Control Bureau in the state.Meanwhile, Kothakota Sreenivasa Reddy has been posted as the director general of vigilance and enforcement as well as ex officio principal secretary to the government, and general administration department. Furthermore, Vijay Kumar has been transferred and posted as director general, anti-corruption bureau, replacing Anand. He was earlier acting as the director general of police (Law and Order). Mahesh M Bhagwat who is currently serving as the additional general of police (Law and Order) has been vested full additional charge for the post of additional director general of police (personnel and welfare), till further orders.(DESK) PTC---20
---28

**RAJA SINGH**: Bhartiya Janata Party Goshamahal MLA Raja Singh has asked Hindus to boycott Halal certified products during the ongoing Ganesh festivities. Raja Singh, who has been advocating against Halal products for long, once again appealed to Hindus not to purchase items with the certification. Raja Sing said that the institution which issues Halal product certificates collects money from manufacturing companies and money used for terrorism. Raja Singh also claimed that Halal products are told as a “larger conspiracy” by terrorist groups to make money during Hindu festivals. (DESK)---7

**GANESH**: The nine-day long Ganesh Chaturdhi festivities took off on a grand scale in Telangana with people celebrating it with devotion and traditional fervour. Clay Ganesha idols are gaining more popularity with each passing year in the state, as part of initiatives to promote greener celebrations. Chief Minister A Revanth Reddy attended First puja at the famous pandal in Khairatabad known for the giant size of the idol. This year a 70 ft idol was installed for worship at the pandal, which attracts thousands of devotees during the nine days. Speaking on the occasion, the Chief Minister said that this time the government is providing electricity with free of cost to all the Ganesh mandals set up in Hyderabad. As many as 1.40 lakh

pandals set up across twin cities for the festivities. Governor Jishnu Dev Varma also had dharshan of Khairatabad Maha Ganapathi and offered special pooja. Vinayaka Chavithi Puja was celebrated at Gandhi Bhavan in Hyderabad. Party leaders Jagga Reddy, Chinna Reddy, Niranjan and others were present. BJP Party leaders performed Ganesha Puja at the BJP office in Nampally. Union Ministers Kishan Reddy and Bandi Sanjay of the party greeted the people. The state government has made elaborate security arrangements for the festival and also for the immersion of idols in water bodies after the conclusion of the worship for nine days. Meanwhile, the Hyderabad police have imposed traffic restrictions on the occasion of Ganesh festival and Ganesh immersion. The restrictions will remain in force till midnight of the immersion on The 17th of this month.(DESK/PTC-HYD)---19

**FLOOD VIJAYAWADA:** In Vijayawada 3 breaches that felt Budameru were successfully repaired. Chief Minister Chandrababu Naidu praised the Ministers and officials for completing the work successfully. Chandrababu said that with the Budameru breaches were closed, water will not coming to Vijayawada in future if there are floods. DESK---4

**HYDRA:** The Hyderabad Disaster Response and Assets monitoring agency (HYDRA) personnel asked people lying in lower areas of Musi River to move out to safer places in view of heavy rain forecast. The two reservoirs Himayat sagar and Osmansagar have reached the full tank level and the water is expected to be released anytime. The HYDRA and revenue officials visited the Shankernagar, Chaderghat and Moosarambagh today. (DESK)---6

**HARISH**: Bharat Rashtra Samithi (BRS) MLA T Harish Rao today slammed the Telangana government for not paying salaries to the staff of the Biodiversity board. He emphasised that despite 10 crore rupees being allocated during the BRS regime, the staff’s salaries have still not been paid. He demanded the immediate release of funds to pay salaries to the employees including scientists and ground staff of the Biodiversity board. (DESK)---5

**BC COMMISSION**: Niranjan, who has been appointed as the new chairman of the BC Commission, said that the government is planning to do a BC caste census before the local body elections in Telangana. Addressing a press conference today, he said that there is no need for BC communities to worry that justice will be done to BCs in Telangana. Niranjan said the BCs, who constitute the majority of the population, want their share and the BC Commission will work towards that end. He said the details of how much work the previous BC Commission had done in the matter of caste enumeration would be obtained and examined and how soon they would be able to complete it. If all the BC community associations cooperate, it is possible to do a caste census before the elections, he said. (DESK)---10

---79

**SCR**: The South Central Railway has appealed to the passengers to use 139, the Rail Madad Helpline, for all types of assistance/grievances related to travel, as all help lines pertaining to railway have been integrated into this single number. SCR said this will help the rail users to overcome the inconvenience of multiple helpline numbers for different types of grievances and enquiries. The helpline number 139 is available in 12 languages and passengers can opt for IVRS (interactive voice response system), are directly connect to call centre executive by dialling 139. It can also be accessed through SMS. PN ---8

**TGSPDCL**: Southern Power Distribution Company of Telangana Limited Chairman and Managing Director Musharraf Ali Faruqui has asked officials to ensure safety and uninterrupted power supply to the pandals during the ganesh festival celebrations. He asked peoples and pandals organizers to follow the safety precaution. He said that pandal organizers should avail power connection through the departmental staff only and not to climb electricity polls for electricity connections. DESK ---6

**WEATHER**: The Low pressure area over central and adjoining North Bay of Bengal has further intensified as a well marked low pressure area. Hyderabad MET office warned that heavy rain is likely to occur at isolated places in Telangana during the next four days. Heavy to very heavy rain is likely to occur at isolated places in Komarambheem asifabad, mancherial, Jayashankar bhupalapally, mulugu, Badradri kothagudem districts tomorrow. The MET office also said that same situation is likely to prevail also on Monday in above districts in these districts. DESK---7

**Add Vijayawada**: Meanwhile, the repair works of the gates of Prakasam barrage has been successfully completed. Damaged counter weights at gates 67 and 69 were replaced in just two days despite heavy rain and a strong water flow in the Krishna River. The Repairs became urged after several boats got struck at the gates due to floods. With the completion of the repair work now officials are removing the blocked boats to ensure normal operations at the barrage. DESK---6

---106

**KTR**: BRS working President Taraka Rama Rao demanded immediate compensation to the families of the 18 handloom weavers who committed suicide in Sircilla. KTR said that no decision has been taken so far by the committee constituted specifically to pay compensation to the handloom workers and the families of the deceased are worried. He said the handloom families were disappointed as the Congress government did not give orders for Bathukamma and other festivals. (X)---7

**HYDRA BILL**: Hyderabad Disaster Response and Assets Protection Agency-Hydra, set up for disaster management and protection of public assets, has been divided into three zones and the government has decided to hand over their responsibility to SP-level officers. Hyderabad Police Commissionerate will be divided into central zone, Cyberabad as north zone and Rachakonda as south zone. Hydra, which is presently up to greater Hyderabad limits, will be extended up to HMDA. The government is also planning to introduce a bill in the next assembly session to grant legal status to Hydra, which was formed two months ago through a special GO, and bring an ordinance in the meantime. A special police system will also be brought in for Hydra.(DESK)---10

**SC**: Rajanna Sirisilla district SC Castes Development Officer M Vijayalakshmi has urged post-matric students studying in government and private schools to apply for scholarships for the current academic year. Students belonging to BC, SC, ST, OBC, minority and differently abled have been asked to register their details through the website by December 31.(PTC)---4

**HEADLINES**

1. Telangana Government planning to introduce a bill to grant legal status to Hydra in the next assembly sessions.
2. The New Chairman of Telangana BC commission Niranjan said that government will take up BC cases census before the local body elections.
3. CV Anand has been re-appointed to the Hyderabad Commission of Police
4. People celebrated Ganesh Chaturdi today devotion and traditional fervour. Chief Minister Revanth Reddy said that Government is providing free electricity to all Ganesh Pandals setup across twin cities.

**ORDER** –
HYDRA BILL – BC COMMISSION – IPS – HARISH KTR – NDA - ---BREAK --- GANESH – RAJA SINGH – TGSPDCL – VIJAYAWADA – ADD VIJAYAWADA – WEATHER – SCR – SC - OTHER ITEMS IF ANY....